పంట నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలి

అర్కతలతో దెబ్బ తిన్న ఉల్లి పంటను రైతులతో కలిసి పరిశీలిస్తున్న దయాకర్‌రెడ్డి

నవాబుపేట, మార్చి 25 : మండల పరిధిలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వా లని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంతమ్మోళ్ల దయాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో దెబ్బ తిన్న పంటలను ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి పరిశీలించారు. రైతులను పరామర్శించి నష్టం వివరాలు తె లుసుకున్నారు. వెంటనే ఆ వివరాలు వ్యవ సాయ శాఖ అధికారికి ఫోన్‌లో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవా లన్నారు. నష్టపోయిన రైతులను పరామర్శిం చే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశా రు. రైతు పల్లెబాట కార్యక్రమంలో రైతు సం ఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, అధికార ప్రతినిధి కడ్చర్ల సుధాకర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక మండల అధ్యక్షుడు వడ్ల పురుషోత్తంచారి, శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వ ర్‌రెడ్డి, కార్యకర్తలు నగేశ్ పాల్గొన్నారు.

దెబ్బ తిన్న పంటల పరిశీలన

మర్పల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి దెబ్బ తిన్న పంటలను మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్ మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ యా గ్రామాల్లో 250 ఎకరాలకు పైగా వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయని, నష్టపో యిన వారికి పరిహారం వచ్చేలా కృషి చేస్తా మన్నారు. కార్యక్రమంలో మండల నాయ కులు రాములు యాదవ్, సురేశ్ యాదవ్, రాచన్న, అశోక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బిల్కల్‌లో జొన్న పంటను పరిశీలిస్తున్న మహేందర్ రెడ్డి

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, మార్చి 25 : యువతీయువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని తహ సీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏండ్ల నిండిన వారికి ఓటరు నమోదు చేసుకునే వారికి సహకరించి ఓటు హక్కును పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉన్నా సూచించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు రమేశ్‌బాబు, గుల్షన్, శ్యాంసుందర్, రాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ధారూరు : ఎస్సై అనితకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ధారూరు, మార్చి 25 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిరాధారమైన ఆరో పణలు చేసిన బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ధారూరు పోలీస్ స్టేషన్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌కు బీదర్‌లో దొంగనోట్ల ప్రెస్ ఉన్న దని, ఎన్నికల్లో దొంగ నోట్లు ఓటర్లకు పంపిణీ చేశారని, ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఉన్నా బండి సంజయ్ బయటపెట్టాలన్నారు. ఎక్కడ దొంగ నోట్లు పంపిణీ చేశారో తెలియజేయాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పరువు, ప్రతిష్టలు దిగజారేలా మాట్లాడిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయ కులు వేణుగోపాల్ రెడ్డి, రాములు, దేవేం దర్, మహేశ్, జైపాల్ రెడ్డి, విజయ్‌కుమార్, భీంసేన్ చారి, వెంకటయ్య, శశిధర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై ఆరోపణలు సరికాదు

తాండూరు: బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దొంగనోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని మంగళవారం తాండూరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ, తాండూరు పట్టణ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర పదవిలో ఉన్న బండి సంజయ్ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడం పద్ధతి కాదన్నారు. కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని... ఖబడ్దార్ అని హెచ్చరించారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగమని గుర్తు చేశారు. ప్రస్తుత దేశంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని ప్రస్తుతం రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయకేతనం

బంట్వారం :పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖాయమన్నారు. అప్పుడు వడ్డీతో సహా ఇప్పుడు తమను ఇబ్బంది పెడుతున్నవారికి బుద్ధి చెబుతామని అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ఉన్నారు.

ఎంపీ విచక్షణ కోల్పాయారు

బంట్వారం: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తప్పుడు ఆరోపణలు చేసినందుకు బీఆర్ఎస్ మండల నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీ విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారని, అలాంటి వ్యక్తి ఎంపీ, మంత్రి హోదాలో ఉండడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడి ప్రజల్లో తప్పుడు సంకేతాలు పోయేలా చేస్తున్న కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు ఖాజాపాషా, నాయకులు మబ్బు రాజు, మౌలానా, సుదర్శన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై లాఠీచార్జీ సరికాదు

పరిగి: అంబేద్కర్ విగ్రహం ఎదుట కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు

పరిగి, మార్చి 25 : ఆశ వర్కర్లపై లాఠీచార్జీ చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్య దర్శి పి.రామకృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 24న చలో కమిషనరేట్ కార్యక్రమంలో ఆశ వర్కర్లు శాంతియుతంగా ధర్నాకు పిలుపుని వ్వగా అర్ధరాత్రి నుంచి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హా మీలను నెరవేర్చాలని, ఆశ వర్కర్లపై లాఠీచా ర్జీని నిరసిస్తూ మంగళవారం పరిగిలోని అం బేద్కర్ విగ్రహం ఎదుట కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆశ వర్కర్లను పర్మినెంట్ చేస్తా మని, రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం, ఈఎ స్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల న్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చే స్తామని హెచ్చరించారు. ఆశలు అధిక సం ఖ్యలో రోడ్లపైకి వస్తారని, ముఖ్యమంత్రి ఇం టిని సైతం ముట్టడిస్తారన్నారు. కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.మంగమ్మ, ఆశలు పద్మమ్మ, యాదమ్మ, అ నసూయ, చిట్టెమ్మ, సుజాత, సరిత, నర్స మ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కులకచర్ల: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిం చాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కులకచర్ల పెద్ద గేటు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్ర హానికి వినతిపత్రం సమర్పించారు. ఆశ వర్క ర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీ లను అమలు చేయాలన్నారు. సమస్యల పరి ష్కారం కోసం ఐఏఎస్ అధికారితో కమిటీ వేస్తామని, పరిశీలించి ప్రభుత్వానికి ప్రదిపా దనలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో గతే డాది అక్టోబర్‌లో ఆశవర్కర్లు సమ్మె విరమిం చారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

దోమ: ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల కేంద్రంలో ఆశ వ ర్కర్లు నిరసన చేపట్టారు. అనంతరం అంబే ద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత క ల్పించాలని, ఈఎస్సై, పీఎఫ్ సౌకర్యం కల్పిం చాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను అమలు చేయాలన్నారు. కార్యక్రమం లో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దోమ: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు

కులకచర్ల : పెద్ద గేటు చౌరస్తాలో ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఆశ వర్కర్లు

విద్యా కమిషన్ సలహాదారుకు సన్మానం

పెద్దేముల్, మార్చి 25 : రాష్ట్ర విద్యా కమిషన్ సలహా దారుగా ఆర్.వెంకట్‌రెడ్డి నియమకమైన తర్వాత మొద టిసారి తాండూరులో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇంటరాక్టివ్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత, కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్, అధ్యక్షుడు కడియం వెంకట్, జాతీయ ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత జనార్దన్, ఉపాధ్యాయుడు నారాయణ తదితరులు ఆయనను సన్మానించారు.

నేడు వాహనాలకు వేలం

వికారాబాద్, మార్చి 25 : ఎన్‌డీపీఎస్ కై మ్‌లో భాగ మైన వాహనాలకు బుధవారం వేలం నిర్వహించను న్నట్లు వికారాబాద్ ఎక్సైజ్ సీఐ రాఘవేణ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కోర్టు తీర్పు ప్రకారం.. ఈ వాహనాల వేలాన్ని వికారాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ (ఎస్‌హెచ్‌వో) లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం కోసం సిద్ధంగా ఉన్న వాహనాలు చట్ట పరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రా పింగ్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ వేలం పాటలో పాల్గొనాల ని తెలిపారు. ఇతర వివరా లకు వికారాబా ద్ ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో సంప్ర దించాలని తెలిపారు. మూడు ద్విచక్ర వాహనాలు కోర్టు ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



పెద్దేముల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీడీపీవో లక్ష్మి

పెద్దేముల్, మార్చి 25 : తాండూరు నియోజకవర్గం లోని ప్రతి అంగన్ వాడీ కేంద్రాన్ని మాడల్‌గా తీర్చి దిద్దుతామని సీడీపీవో లక్ష్మి అన్నారు. మంగళవారం పెద్దేముల్, చైతన్యనగర్ తదితర గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఉన్న రికార్డులను పరిశీలించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులకు నాణ్యమైన భోజనం అందజేయాలన్నారు. కార్యక్ర మంలో అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దుకాణాల సముదాయానికి వేలంపాట

ధారూరు, మార్చి 25 : గ్రామ పంచాయతీ పరిధిలోని దుకాణాల సముదాయానికి మంగళవారం వేలంపాట నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ పరిధిలో 8 దుకాణాల సముదాయానికి వేలం పాట నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి అంజన్‌నా యక్ తెలిపారు. వేలంలో దక్కించుకున్నవారికి దుకా ణాలను కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో నాయ కులు లబ్ధిదారులు ఆశంఅలీ, లక్ష్మయ్య, యూనూస్, బాబా ఖాన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా వాసికి డాక్టరేట్

వికారాబాద్, మార్చి 25 : సామాజిక సేవా రంగాల్లో చురుగ్గా పాల్గొని సేవలందించిన వికారాబాద్ జిల్లా వాసి జటోవత్ రవినాయక్‌కు డాక్ట రేట్ వరించింది. ఈ నెల 22న న్యూఢిల్లీలో హానరరీ డాక్టరేట్ అవార్డు కౌన్సిల్ సమావేశం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన జటోవత్ రవినాయక్‌కు మధ్యప్రదేశ్ లోక్‌సభ అధ్యక్షుడు సుమిత్రాఖాన్, జాయింట్ సెక్రటరీ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, ఢిల్లీ పోలీస్ ఆఫీసర్ కిరణ్‌శెట్టి, అలోకుమార్, డబ్ల్యూ హెచ్‌సీఆర్‌వో అమెరికా సీఈవో బాజోజ్, డబ్ల్యూహెచ్‌సీపీ మేనేజర్ డైరెక్టర్ రోషిణి తదితరులు డాక్టరేట్ అవార్డును అందజేశారు. సామా జిక సేవారంగంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబ ర్‌షిప్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవినాయక్ మాట్లాడుతూ గత 5, 6 ఏండ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేసినట్లు

జటోవత్ రవినాయక్‌కు డాక్టరేట్ అవార్డు అందజేస్తున్న ప్రముఖులు

తెలిపారు. సేవాలాల్ సేన జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఉంటూ సామా జిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందించామన్నారు.

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డిని సన్మానిస్తున్న స్కూల్ నిర్వాహకులు

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

తాండూరు, మార్చి 25: ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులంతా విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేమెంట్ అసోషియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ నర్సిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు ప్రైవేట్ సూల్స్ యాజమా న్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాజమాన్యం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపా ధ్యాయులు చక్కని బోధన అందిస్తే విద్యార్థులు చదువులో రాణించి ప్రయోజకులు అవుతారని చెప్పారు. అనంతరం నూతనంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఎన్ రెడ్డిని ట్రస్మా ప్రతినిధులు, తాండూరు ప్రైవేట్ స్కూల్ నిర్వాహకులు, తదితరులు సన్మానించారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై గఫార్

బంట్వారం/కోట్‌పల్లి, మార్చి 25 : మానవ అక్రమ రవాణాపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గఫార్ పేర్కొన్నారు. మంగ శవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో మహి ళా సంఘాల సభ్యులకు పలు అంశాలపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అమాయకులను చూసి, మహిళలకు ఏదో సాకులు చెప్పి ఆర్థిక ఆశలు చూపి, మోసం చేస్తున్నారని తెలిపారు. విదేశాలకు తరలిస్తున్నారని తెలిపారు. చిన్న పిల్లలను కూడా ఎత్తుకెళ్తున్నారని, చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లోకి ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే అప్ర మత్తంగా ఉండాలన్నారు. వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శివయ్య, మహిశా సమైఖ్య అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు

కొడంగల్, మార్చి 25 : కొడంగల్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి మధు సూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ఉపా ధ్యక్షుడిగా బస్వరాజు, ప్రధాన కార్యద ర్శిగా వెంకటయ్య, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా శ్రీనివాస్ ఆనంద్, లైబ్రేరియన్‌గా కృష్ణయ్య, కల్చరల్ కార్యద ర్శిగా రాములు, స్పోర్ట్స్ కార్యదర్శిగా మొహీద్, మహిళా ప్రతినిధిగా భాగ్యల తను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ

వికారాబాద్, మార్చి 25 : ఓ న్యాయవాదిని హత్య చేసినందుకు నిరసనగా మంగళవారం వికారాబాద్ జిల్లా కోర్టులోని న్యాయ వాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. న్యాయవాదుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

భగత్‌సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వికారాబాద్, మార్చి 25 : కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు మహిపాల్, నాయకురాలు వసంత డిమాండ్ చేశారురు. మంగళవారం మోమిన్‌పేట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి రేణుక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగ కార్మికుల కు కనీస వేతనం రూ. 26లు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌక ర్యం రూ.10 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మమత, ఆనందం, రవి, మల్లయ్య, రసయ్య, రాజు, ఖైరత్, అంబయ్య, ఆశయ్య, హరికృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి

డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని చేసిన తీర్మానం కాపీని అందజేస్తున్న యువకులు

మర్పల్లి, మార్చి 25 : మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఏర్పాటు చేయాలని పలు గ్రామాల యువకులు, నాయ కులు కోరారు. ఈ మేరకు మంగళవారం తీర్మానం చేసిన కాపీని రాష్ట్ర నాయకుడు రాములుకు అందజేశారు. ఇక్కడ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని తెలిపారు. పలువురు యువకులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. మర్పల్లి మండలంతో పాటు బంట్వారం, కోట్‌పల్లి, మోమిన్‌పేట విద్యార్థులకు అందుబా టులో ఉంటుందని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

అకాల వర్షం.. మిగిల్చిన నష్టం

కొడంగల్, మార్చి 25 : అకాల వర్షంతో పాటు కురిసిన వడగండ్లతో మక్కజొన్న పంట దెబ్బతిన్నదని రైతు రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో తనకున్న రెండు ఎకరాల పొలంలో మక్కజొన్న పంట సాగు చేశారు. చేతికందే సమయంలో వడగండ్ల వర్షం కురియడంతో పంట నేలకొరిగిందని బాధిత రైతు వాపోయారు. రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. పంట దెబ్బతినడంతో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మండల పరిధిలోని రేఘటి మామిడిపల్లిలో మంగళవారం ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి తదితరులు ప్రారంభించారు.

- పూడూరు, మార్చి 25